నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

వరంగల్/కాశీబుగ్గ, జనవరి 24: అక్రమంగా చేపట్టిన నిర్మాణాల కూల్చివేతను బల్దియా అధికారులు బుధవారం కొనసాగించారు. బుధవారం 60వ డివిజన్ వడ్డేపల్లి, విజయపాల్ నగర్, 57వ డివిజన్ టీవీటవర్ కాలనీ, 58వ డివిజన్ స్నేహనగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పలు గృహాలను కూల్చేశారు. ఎనుమాముల 100 ఫీట్ల రోడ్డులోని పలు నిర్మాణాలను తొలగించారు. సిటీ ప్లానర్ వెంకన్న, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, టీపీబీవోలు శ్రీనివాస్, శ్రీకాంత్, నరేందర్, రాజునాయక్, సంధ్యారాణి పాల్గొన్నారు. కాగా, లష్కర్ బజార్‌లోని ఇండియన్ టెర్రిన్ నిర్వాహకులు రెండేళ్లుగా ఆస్తి పన్ను చెల్లించకపోవడంతో అధికారులు షాపును బుధవారం సీజ్ చేశారు. రెవెన్యూ అధికారి యూసుఫోద్దీన్, ఆర్ఐ భరత్‌చంద్ర పాల్గొన్నారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Warangal-1 బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయుమకొని **శ్రీ/శ్రీమతి అంకం వెంకట్రాజం, తండ్రి: సుదర్శనం గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్రయములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎదల నేటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

Enumamula Village, Hanamkonda Mandal (Old), Warangal Mandal (New), Dist. Warangal Urban. Within the Extended Limits of Greater Warangal Municipal Corporation and within the Registration Dist. Warangal and Jurisdiction Joint Sub-Registrar Warangal Urban. There is no structure or house in the said sold plot, There is no nearest house, and it is not covered by any ward and block. Open plot , Sy.No. 202/B. Extent 158.33 Sq.ys or 132.37 Sq.mts boundaries: East: Plot of Others, West: Plot of A. Venktrajam/ Purchaser, North: Plot of E. Rajamouli, South: 60"-0' wide Road to Kotilingala Temple.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

3న సోషల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

హనుమకొండ సిటీ, జనవరి 24: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు తెలంగాణ విద్యాశాఖ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న సాంఘిక శాస్త్రంలో టాలెంట్ టెస్టు నిర్వహించనున్నట్లు డీఈవో అబ్దుల్ హై బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పాఠశాలల నుంచి ఈనెల 30వ తేదీలోగా జిల్లా స్థాయికి ఎంపిక చేసి పోటీ టాలెంట్ టెస్ట్ నిర్వహించి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఈ పోటీలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో నిర్వహించనున్నట్లు వివరించారు. పూర్తి వివరాలకు జిల్లా సోషల్ ఫోరం బాధ్యుడు అలిగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి సెల్ 98498 34110, సతీష్ ప్రకాశ్ సెల్ 97001 04075 నంబర్లకు సంప్రదించాలని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Hanamkonda Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Shyamala Navya W/o Shyamala Shekar Resident of H.No. 15-99, Block Office, Wardhannapet (M), Warangal Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Open place to an extent of 363.00 Sq.yds or 303.51 Sq.mts in Sy.No. 173/A8/2/1/1 situated at Musthafapur (Revenue Village), Musthafapur Village & Grampanchayath, Bheemadevarapally Mandal, Hanumakonda District and it is in the Jurisdiction of Sub-Registrar Office Bheemadevarapally and within the following boundaries. North: Land of Donor, South: Land of illandula Devaiah, East: Land of Donor, West: Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియాజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన సయ్యద్ అజ్జుద్దిన్, తండ్రి: సయ్యద్ జమలుద్దీన్, వయస్సు: 46 సం॥, వృత్తి: వ్యాపారం, నివాసం: దర్గా చమన్, కాశీనుంట, కరీమాబాద్, వరంగల్ గారు షబాన, భర్త: మొహమ్మద్ భాజ అలీముద్దీన్, వయస్సు: 46 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: చార్‌బౌళి, వరంగల్ గారితో ఈ క్రింద పేర్కొనబడిన షెడ్యూల్ దాఖాలా ఆస్తి కొనుగోలు నిమిత్తము విక్రయ ఒప్పంద పత్రము చేసుకొని కొంత మొత్తం బయానాగా ఇచ్చియున్నారు. కావున క్రింద పేర్కొనబడిన ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఆక్షేపణలు ఉన్న యెడల నేటి నుండి ఏడు (7) రోజులలో నాకు గాని, నా క్లయింటుకు గాని లిఖితపూర్వకంగా ఆధారాలతో సంప్రదించగలరు. గడువులోపు ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు రానిచో నా క్లయింటు మిగిలిన డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. గడువు తదుపరి మన్ము అభ్యంతరములు, ఆక్షేపణలు చెల్లనేరవు మరియు అంగీకరించబడవు. షబాన గారు షెడ్యూలులో చూపబడిన ఆస్తిని రిజిష్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 18953/2018 జాయింట్ యస్.ఆర్.ఓ. వరంగల్ (ఆర్.ఓ.) ద్వారా పొందియున్నారు..

షెడ్యూలు ఆస్తి: చార్‌బౌళి, గిర్మాజిపేట్, వరంగల్ జిల్లాలో ఇ.నెం. 9-2-175 (New), 9/198, 9-2-158 (Old) మొత్తం విస్తీర్ణం: 163.16 చ.గ.లు మరియు 136.42 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: సి.సి. రోడ్, పడమర: అక్బర్ అలీ గారి ఇల్లు ఇ.నెం. 9-2-176, ఉత్తరం: ఫాతిమబేగం గారి ఇల్లు ఇ.నెం. 9-2-174, దక్షిణం: కౌసర్ బేగం గారి ఇల్లు ఇ.నెం. 9-2-175/1.

గమనిక: ఈ ప్రకటన నా క్లయింటు కోరికమేరకు ఇవ్వనైనది.
తేది : 24-01-2024
సం/- **మార్గం అమరేందర్** M.Sc., LL.M
అడ్వకేట్-నోటరీ, దేశాయిపేట్‌రోడ్, L.B. నగర్, వరంగల్.
ఫోన్ నెం. 0870-2565304, సెల్ : 9493319374

బాలికలు లక్ష్యసాధన కోసం కృషి చేయాలి

- ప్రతిభ చూపిన బాలికలకు నగదు ప్రోత్సాహకం
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

హనుమకొండ చౌరస్తా : ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులు

ధర్మసాగర్ : మాట్లాడుతున్న కడియం కావ్య

హనుమకొండ చౌరస్తా, జనవరి 24: బాలికలు లక్ష్య సాధన కోసం కృషి చేయాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఎన్ఐటీ ఆడిటోరియంలో జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలికలు లక్ష్యసాధనలో అడ్డంకులను సవాల్‌గా స్వీకరించి అధిగమించాలన్నారు. ఈ విద్యాసంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన బాలికలకు తన వేతనం నుంచి రూ.లక్ష చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ బాలికలందరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. డీఎంహెచ్‌వో సాంబశివరావు, కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సందసాని రాజేంద్రప్రసాద్, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, మానస రాంప్రసాద్, సీడీపీవో స్వరూప, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ డీ కల్యాణి, డీసీపీవో సంతోష్‌కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్‌కుమార్, సీనియర్ సహాయకులు వీ వెంకట్‌రామ్, స్వర్ణ, లావణ్య, మాధవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, శిరీష, కవిత, రాజ్యలక్ష్మి, బాలసదనం సూపరింటెండెంట్ కల్యాణి పాల్గొన్నారు.

కష్టపడి చదవాలి : కడియం కావ్య

ధర్మసాగర్ : కష్టపడి చదివి సాధికారతను సాధించాలని కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ కడియం కావ్య విద్యార్థినులకు సూచించారు. మండలంలోని కేజీబీవీలో ఎస్‌వో మాధవి అధ్యక్షతన బాలికల దినోత్సవం నిర్వహించారు. జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సర్పంచ్ సమ్మక్క, సీఆర్‌టీలు సువర్ణ, ప్రసన్న, సుమ, దేవరాణి పాల్గొన్నారు.

ఆడపిల్లలను ప్రోత్సహించాలి

మాట్లాడుతున్న వరంగల్ డీఈవో వాసంతి

పోచమ్మమైదాన్, జనవరి 24: బాల్యదశ నుంచే ఆడపిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించి, వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేలా అంకితభావంతో పని చేయాలని డీఈవో డీ వాసంతి కోరారు. కొత్తవాడలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు అవగాహన కల్పించారు. అలాగే, జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన 36 మంది పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే, పలువురు సర్పంచ్‌లు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, డీపీవో కల్పన, డీవైఎస్‌వో సత్యవాణి, డీఆర్‌డీవో డీపీఎం భవాని, పావని పాల్గొన్నారు.

జీపీలకు ఉత్తమ అవార్డులు

నల్లబెల్లి/ఖానాపురం/గీసుగొండ/ చెన్నారావుపేట: బాల్య వివాహాలు లేని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా వరంగల్ జిల్లాలో 13 జీపీలు అవార్డులకు ఎంపిక య్యాయి. అందులో నల్లబెల్లి మండలం రాంపూర్, కొండాపూర్, గీసుగొండ మండలం మరియపురం, గంగదేవిపల్లి, చెన్నారావుపేట మండలం తిమ్మరాయిన్‌పహాడ్, పదహారుచింతల తండాతోపాటు ఖానాపురం ఉంది. ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అధికారుల చేతుల మీదుగా ఆయా సర్పంచ్‌లు, కార్యదర్శులు అవార్డులు అందుకున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

నర్సంపేట రూరల్, జనవరి 24 : ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మహేశ్వరం శివారు ప్రధాన రహదారిలో బుధవారం రాత్రి జరిగింది. గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా హనుమకొండ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి వయస్సు సుమారు 55 ఏళ్లు, భారీ గడ్డం, స్వెట్టర్, నైట్‌ప్యాంట్ ధరించి ఉన్నాడని ఎస్సై శీలం రవి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..

నడికూడ : ఆర్టీసీ బస్సు, టూవీలర్ ఢీకొన్న ప్రమాదంలో తీవ్ర గాయాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. వెంకటేశ్వర్లపల్లికి చెందిన బూర రాజ్‌కుమార్(36) హనుమకొండలోని ఓ దవాఖానలో సెక్యూరిటీగార్డుగా పనిచేస్తున్నాడు. డ్యూటీ చేసి స్కూటీపై ఇంటికి వెళ్తుండగా అంబాల రోడ్డులో ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అతడి తలకు తీవ్రగాయాలయ్యాయి. ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. అతడి ఎనిమిదేళ్ల కూతురు అక్షర తలకొరివి పెట్టింది. అతడికి భార్య సాధన ఉంది.

నీటి సంపులో పడి చిన్నారి..

నర్సంపేట, జనవరి 24: ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి చిన్నారి మృతి చెందింది. దుగ్గొండి మండలం చలపర్తి గ్రామానికి చెందిన గుండెబోయిన కీర్తన-జగదీశ్ దంపతుల కుమార్తె బేబి(4) ఆడుకుంటూ వెళ్లి నీటి సంపులో పడింది. కుటుంబ సభ్యులు బాలిక కోసం వెతకగా నీటి సంపులో శవమై కనిపించడంతో బోరున విలపించారు. పోలీసులు పరిశీలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువడు..

నర్సంపేటరూరల్, జనవరి 24: దవాఖానలో చికిత్స పొందుతూ లక్ష్మీపల్లికి చెందిన యువకుడు మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎంబాడి రాజు-రాధిక దంపతుల కుమారుడు శివగణేశ్(24) ఇటీవల డిగ్రీ పూర్తి చేసి ఇంటి వద్దే ఉంటున్నాడు. వారం రోజుల క్రితం శివగణేశ్ ఇంట్లో క్రిమిసంహారక మందు తాగాడు. స్థానికులు అతడిని హైదరాబాద్‌కు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

భర్త ఇంట్లో చోరీ చేసిన భార్య

సుబేదారి, జనవరి 24 : భర్త ఇంట్లోని బంగారు నగలు, నగదును భార్య చోరీ చేసిన ఘటన హనుమకొండ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గుడిబండల్‌కు చెందిన ఆక్యుపంక్చర్ వైద్యుడు చంద్రమౌళికి కొత్తూరుకు చెందిన మహిళకు పదేళ్ల క్రితం వివాహమైంది. అనారోగ్యం కారణంగా ఆమె తల్లిదండ్రుల వద్ద ఉండగా, చంద్రమౌళి హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఈ క్రమంలో ఆమె వేరే వ్యక్తిని వివాహం చేసుకొని, తన ఇంటి నుంచి బంగారం, నగదు, కారు చోరీ చేసినట్లు చంద్రమౌళి ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

టాస్క్‌ల పేరుతో మోసం

హసన్‌పర్తి, జనవరి 24: టాస్క్‌ల పేరుతో ఆన్‌లైన్‌లో ఓ యువకుడు రూ.25 వేలు పోగొట్టుకున్న ఘటన సిద్ధాపూర్‌లో జరిగింది. సీఐ తుమ్మ గోపి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మేరుగు రాకేశ్(25) ఈ నెల 13న ఫోన్‌కు వచ్చిన లింక్‌ను ఓపెన్ చేయడంతో టాస్క్ ఇచ్చారు. బాధితుడు రూ.వెయ్యి చెల్లించి టాస్క్ చేయడంతో రూ.1300 వచ్చాయి. ఇలా పలు దఫాలుగా పెద్దమొత్తంలో డబ్బులు వచ్చాయి. దీంతో రాకేశ్ ఈ నెల14న రూ.25 వేలు ఆన్‌లైన్‌లో చెల్లించగా, తిరిగి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఎడ్లు చోరీ చేస్తున్న ఇద్దరి అరెస్ట్

శాయంపేట, జనవరి 24 : ఎడ్లను చోరీ చేసి కోతకు అమ్ముతున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ దగ్గు మల్లేశ్, ఎస్సై దేవేందర్ వివరాలు వెల్లడించారు. పెద్దకోడెపాకకు చెందిన బుట్టి చంద్రమోహన్, మాందారిపేటకు చెందిన బారత భిక్షపతి చెందిన ఎడ్లు ఇటీవల చోరీకి గురయ్యాయి. వారి ఫిర్యాదుతో సీసీ ఫుటేజ్ పరిశీలించగా పరకాలలో మటన్‌షాపు నిర్వహిస్తున్న ఎండీ అనీఫ్, మోరె సాయికుమార్ చోరీ చేసినట్లు గుర్తించారు. దీంతో వారిని అరెస్ట్ చేశారు.

రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ధర్మసాగర్ మండల సభలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్, జనవరి 24: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నిమ్మ కవితారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. పలువురు అధికారులు మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రబీ సీజన్ పూర్తి కావస్తున్నా రైతుబంధు డబ్బులు ఇంకా కొంతమంది రైతులకు రాలేదని, ఫిబ్రవరి 29లోగా డబ్బులు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు తీసుకున్న పంట రుణాలు రూ.2లక్షలు మాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి 2023 డిసెంబర్ 9న చెప్పారని, కానీ ఇప్పటివరకు చేయలేదని, రైతులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులను మంజూరు చేయాలన్నారు. సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు చెల్లించడంలో అధికారులు కాలయాపన చేయొద్దన్నారు. చేసిన పనులకు ఎంబీలు చేయాలన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ఐదేళ్లు పూర్తి కావస్తున్నందున వారిని శాలువాలతో సన్మానించారు. జడ్పీటీసీ డాక్టర్ పిట్టల శ్రీలత, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో జవహర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్లప్పుడూ ప్రజల పక్షమే : మాజీ ఎమ్మెల్యే అరూరి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్

న్యూశాయంపేట, జనవరి 24: బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ప్రతిపక్షమైనా.. ఎల్లప్పుడూ ప్రజల పక్షమేనని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. హంటర్ రోడ్డులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ అధ్యక్షుడు అక్కెనపల్లి స్పందన్ ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కుంగిపోవాల్సిన అవసరం లేదని, ప్రజల మధ్య ఉంటూ ప్రజల పక్షాన పోరాడుదామన్నారు. గ్రేటర్ వరంగల్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన నిధులను రద్దు చేయాలని చూస్తోందని, రోడ్లు, భవనాలు వంటి ప్రజాప్రయోజన మౌలిక వసతుల కోసం కేటాయించిన నిధులను రద్దు చేయొద్దని సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ అరుణా విక్టర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాణి, డివిజన్ ప్రధాన కార్యదర్శులు హనుమాన్‌రెడ్డి, రవి, పాక్స్ డైరెక్టర్ షణ్ముఖరెడ్డి, నాయకులు రాములు, వెంకట్‌రెడ్డి, జగపతి, బాబు, జయశంకర్, క్రాంతి, జీవంత్‌రెడ్డి, సారయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అరూరి పరామర్శ

హసన్‌పర్తి : గ్రేటర్ 55 డివిజన్ భీమారానికి చెందిన చింతల సారయ్య తల్లి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని అరూరి రమేశ్ పరామర్శించారు. అనంతరం రామారానికి చెందిన దొడ్డిపాటి అభిగ్న అనారోగ్యంతో మృతి చెందగా, అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రమేశ్ వెంట కార్పొరేటర్ జక్కుల రజితా వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ 55 డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్, ఆలయ చైర్మన్ చింతల లక్ష్మణ్ ఉన్నారు.

'అగ్రంపహాడ్'లో సీపీ పరిశీలన

ఆత్మకూరు, జనవరి 24 : ఫిబ్రవరిలో జరగనున్న మినీ మేడారం అగ్రంపహాడ్ జాతరలో బందోబస్తు ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం పరిశీలించారు. జాతర గద్దెల వద్ద సీపీ, అధికారులు పూజలు చేశారు. జాతరలో వాహన పార్కింగ్, క్యూలైన్లు, పోలీస్ సిబ్బంది, వసతులు, కంట్రోల్ రూం ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాగా, గూడెప్పాడ్ జంక్షన్‌ను పరిశీలించిన సీపీ మేడారం మహా జాతరకు వెళ్లే వాహనాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన సీపీ రీసెప్షన్, కమాండ్ కంట్రోల్ రూం, స్టేషన్‌లో అధికారుల పని తీరును ఆరా తీసి పలు సూచనలు చేశారు. ట్రైనీ ఐపీఎస్ శుభంనాగ్, సీఐ రవిరాజ్, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఈవో శేషగిరి పాల్గొన్నారు.

'సెల్ఫీ విత్ డాటర్' లో పాల్గొనాలి

గిర్మాజీపేట, జనవరి 24: బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా 'సెల్ఫీ విత్ డాటర్' అనే భారతీయ సోషల్ మీడియా ప్రచారంలో ప్రతి ఆడపిల్ల తండ్రి పాల్గొనాలని జిల్లా సంక్షేమ అధికారి ఎం శారద ఒక ప్రకటనలో కోరారు. ఈ ప్రచారంలో ఆడపిల్లల తండ్రుల పేర్లు, తమ కుమార్తెల పేర్లను వివరాలను పొందుపరుస్తూ తన కూతురుతో దిగిన సెల్ఫీని https://forms.gle/ nSD3nz3e256ZmqmPA లింక్‌లో పొందుపర్చాలని సూచించారు.

దీప్తికి సీఎం అభినందనలు

దీప్తిని అభినందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

పర్వతగిరి, జనవరి 24: ఇటీవల జరిగిన పారా ఏషియా క్రీడల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించిన అథ్లెట్ జీవంజి దీప్తిని బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్మానించి అభినందించారు. ప్రతిభగల క్రీడాకారులకు గుర్తింపు లభిస్తుందని, ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఐనవోలు, జనవరి 24: ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న తొమ్మిది ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై గైకాడి అనిల్‌కుమార్ బుధవారం తెలిపారు. అనుమతులు లేకుండా ఆకేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న తొమ్మిది ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. 9 మంది డ్రైవర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆధార్ సెంటర్ తనిఖీ

చెన్నారావుపేట, జనవరి 24: మండలకేంద్రంలోని ఆధార్ కేంద్రాన్ని వరంగల్ జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వినియోగదారులతో మాట్లాడి ఆధార్ సేవలు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.

ఎస్సార్‌లో ఘనంగా స్పార్క్‌రిల్-24 వేడుకలు

సమావేశంలో మాట్లాడుతున్న వరదారెడ్డి

హసన్‌పర్తి, జనవరి 24 : అనంతసాగర్‌లోని ఎస్సార్ యూనివర్సిటీలో స్పార్క్‌రిల్-24 వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సార్ విద్యా సంస్థల చైర్మన్, చాన్సలర్ ఏ వరదారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా మొదటి రోజు విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో వీసీ దీపక్‌గార్గ్, డాక్టర్ అర్చనరెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్ రాజేశ్వర్‌రావు, డీన్ సుధాకర్, వినూత్న, శ్రీకర్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా, సీపీ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు ఎస్సార్ యూనివర్సిటీలో సీఐ తుమ్మ గోపి అధ్యక్షతన సైబర్ క్రైమ్ ఏసీపీ విజమ్‌కుమార్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో క్రైమ్ సీఐ రవికుమార్, ఎస్సై సురేశ్, కానిస్టేబుల్ కిశోర్ పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దాస్యం వినయ్ భాస్కర్

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ/కాజీపేట, జనవరి 24: అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. న్యూశాయంపేటలోని సుర్జిత్ నగర్ అభివృద్ధి కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కారు ఉపేందర్ ఆధ్వర్యంలో కాలనీలో ఏర్పాటు చేసే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కరపత్రాలను ఆయన బుధవారం బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ సుర్జిత్ నగర్‌లో విగ్రహావిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. కాగా, కాజీపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ యాకూబ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలీల సోదరుడు జామా మసీద్ మాజీ కార్యదర్శి సయ్యద్ అష్జల్ గుండెపోటుతో ఇటీవల మరణించగా వారి కుటుంబాలను దాస్యం వినయ్‌భాస్కర్ పరామర్శించారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజు యాదవ్, కార్పొరేటర్ సంకు నర్సింగ్, బీఆర్ఎస్ నాయకులు పులి రజనీకాంత్, జోరిక రమేశ్, అనిల్, పరశురాం, జానకీరాములు, సురావు కృష్ణ, శ్రీధర్, ఎర్ర చంద్రమౌళి, స్వామి, మల్లేశం, భాగ్యలక్ష్మి, కనకరాజు, సుంచు కృష